


తెలుగు జాతీయ దినపత్రిక

# అక్షర విజేత

నిజం నిర్భయం నిష్పక్షం

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :83 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 10, వెల. 6రూ/ మంగళవారం 30 డిసెంబర్ 2025

# ఏపీలో నేరాలు బాగా తగ్గాయి:

## –డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. 2025 సంవత్సరానికి సంబంధించి పోలీసుల పనితీరుపై రూపొందించిన ప్రత్యేక నివేదికను ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన డీజీపీ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ మంచి పురోగతి సాధించిందని తెలిపారు.ప్రత్యేకంగా మహిళల భద్రత విషయంలో పోలీసుల చర్యలు ఫలితాలు ఇచ్చాయని డీజీపీ చెప్పారు. మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడంలో, వేధింపుల కేసులను వేగంగా పరిష్కరించడంలో పోలీసులు మరింత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అలాగే మత్తు పదార్థాల రవాణాపై దృష్టి సారించి గంజాయి, డ్రగ్స్ అక్రమ రవాణాను కట్టడి చేయడంలో కూడా గణనీయమైన విజయాలు సాధించామని చెప్పారు. దొంగిలించిన మొబైల్ ఫోన్లను రికవరీ చేయడంలో సాంకేతికతను ఉపయోగించి వేల సంఖ్యలో ఫోన్లను బాధితులకు తిరిగి అందించామని వివరించారు.

రాబోయే రోజుల్లో పోలీసింగ్ వ్యవస్థను మరింత ఆధునికంగా మార్చే దిశగా చర్యలు తీసుకుంటున్నామని డీజీపీ స్పష్టం చేశారు. వచ్చే పదేళ్లలో పోలీసింగ్ ఎలా ఉండాలి? ఎలాంటి మార్పులు అవసరం? సాంకేతికతను ఎలా వినియోగించాలి? అనే అంశాలపై రెండు రోజుల పాటు ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ తర్వాత ఈ వర్క్‌షాప్ జరగనుందని, ఇందులో పోలీసు విధుల్లో మార్పులు, ఆధునిక టెక్నాలజీ వినియోగంపై లోతైన చర్చలు జరుగుతాయని చెప్పారు. ప్రజలు నిజంగా కొత్త పోలీసింగ్ విధానాన్ని ప్రత్యక్షంగా చూడగలిగేలా ఈ కార్యక్రమం ఉంటుందని అన్నారు

చట్టం ముందు అందరూ సమానమేనని డీజీపీ మరోసారి స్పష్టం చేశారు. ఎవరు చట్టానికి విరుద్ధంగా వ్యవహరించినా, ఎంతటి వారైనా సరే చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా నిరంతర నిఘా కొనసాగిస్తూ మావోయిస్టు కార్యకలాపాలను కూడా కట్టడి చేస్తున్నామని తెలిపారు. ఇటీవల పలువురు మావోయిస్టులను అరెస్ట్ చేయడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.సైబర్ నేరాలపై కూడా డీజీపీ కీలక వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ మోసాల వెనుక చైనా కేంద్రంగా పనిచేస్తున్న పెద్ద ముఠాలు ఉన్నాయని చెప్పారు. మోసం జరిగిన వెంటనే బాధితుల డబ్బు విదేశాలకు తరలిపోతుండటంతో ఆ మొత్తాన్ని తిరిగి రాబట్టడం చాలా కష్టంగా మారుతోందని తెలిపారు. అందుకే ప్రజలు ఎలాంటి ఆన్‌లైన్ లావాదేవీల్లోనైనా అత్యంత జాగ్రత్తగా ఉండాలని సూచించారు.మొత్తంగా మహిళల భద్రత, మత్తు పదార్థాల నియంత్రణ, సైబర్ నేరాల అడ్డుకట్ట, నేరాల నియంత్రణే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని డీజీపీ హరీష్ కుమార్ గుప్తా స్పష్టం చేశారు. ప్రజల సహకారం ఉంటే రాష్ట్రాన్ని మరింత సురక్షితంగా మార్చగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు




# బంగ్లాదేశ్ చొరబాటుదారులు దేశంలో ఎక్కడున్నా పంపించేస్తాం: అమిత్ షా

-అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో మాట్లాడిన అమిత్ షా

-బంగ్లాదేశీయులు ఇక్కడి వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆగ్రహం

-అలాంటి వారిని కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకుగా భావిస్తోందని ఆరోపణ



భారతదేశంలో ఎక్కడ ఉన్నా బంగ్లాదేశ్ చొరబాటుదారులను వెనక్కి పంపిస్తామని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. అసోంలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, సరిహద్దులు దాటి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులకు ముప్పుగా పరిణమిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ వారిని ఓటు బ్యాంకుగా చూస్తోందని ఆయన ఆరోపించారు.ఆ ఓటు బ్యాంకును కాపాడుకునేందుకు ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ఎస్ఐఆర్‌ను వ్యతిరేకిస్తోందని విమర్శించారు. అసోంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఏళ్లు అధికారంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదని దుయ్యబట్టారు. నరేంద్ర మోదీ ప్రభుత్వం ప్రజల సాంస్కృతిక గుర్తింపును కాపాడటంతో పాటు రాష్ట్ర సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించిందని తెలిపారు.బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఆక్రమించుకున్న లక్షకు పైగా బిఘాల భూమిని ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం విడిపించిందని కొనియాడారు. రాష్ట్రంలో పాతుకుపోయిన చొరబాటుదారులను పూర్తిగా నిర్మూలించడానికి బీజేపీకి మరో అవకాశం ఇవ్వాలని కోరారు. గత 11 ఏళ్లలో బీజేపీ ప్రభుత్వం రాష్ట్రంలోని పలు మిలిటెంట్ సంస్థలతో శాంతి ఒప్పందం చేసుకుందని గుర్తు చేశారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన సత్యనారాయణ రాజు



ప్రకృతి వైద్య రంగంలో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక బాధ్యతలు అప్పగించింది. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రకృతి వైద్య సలహాదారుగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వం అధికారికంగా జీవో జారీ చేసింది. ఇకపై ఏపీలో ప్రకృతి వైద్య విధానాల ప్రోత్సాహం, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాలు, ఆరోగ్య విధానాల రూపకల్పనలో డాక్టర్ మంతెన ప్రభుత్వానికి సలహాలు అందించనున్నారు.మంతెన సత్యనారాయణ రాజు గత కొన్ని దశాబ్దాలుగా ప్రకృతి వైద్యాన్ని ప్రజల జీవితాలకు దగ్గర చేసే ప్రయత్నంలో ముందుండి పనిచేస్తున్నారు. మందులపై ఆధారపడకుండా ఆహార నియమాలు, జీవనశైలి మార్పుల ద్వారా అనేక రుగ్మతలకు ఉపశమన మార్గాలు చూపించారు. విజయవాడ సమీపంలోని ఉండవల్లి కరకట్టపై ఏర్పాటు చేసిన 'ప్రకృతి చికిత్సాలయం' ద్వారా వేలాది మందికి సేవలందించారు. అలాగే విజయవాడ, నరసాపురం ప్రాంతాల్లో కూడా ఆయన ఆధ్వర్యంలో ఆరోగ్యాలయం కేంద్రాలు పనిచేస్తూ ప్రజలకు వైద్య సహాయం అందిస్తున్నాయి. టీవీ చానళ్లు, యూట్యూబ్ చానళ్ల వంటి వివిధ మాధ్యమాల ద్వారా కూడా ఆయన ప్రకృతి వైద్య విధానాన్ని విస్తృతం చేస్తున్నారు.ప్రజారోగ్యాన్ని కేంద్రంగా చేసుకుని ప్రభుత్వం తీసుకుంటున్న విధానాల్లో ప్రకృతి వైద్యానికి ప్రత్యేక స్థానం కల్పించాలనే లక్ష్యంతోనే ఈ నియామకం చేసినట్లు సమాచారం. ఆధునిక వైద్యం తో పాటు ప్రత్యామ్నాయ చికిత్సా విధానాలను సమన్వయం చేస్తూ ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేయాలన్న దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

**కార్టూనిస్ట్ శ్రీధర్ కు కూడా కీలక పదవి**

ఇదే సమయంలో, మాస్ కమ్యూనికేషన్ రంగంలో అనుభవం ఉన్న పోచంపల్లి శ్రీధర్ రావును కూడా ఏపీ ప్రభుత్వం సలహాదారుగా నియమించింది. సమాచార ప్రసారం, ప్రజలతో ప్రభుత్వ కార్యక్రమాల అనుసంధానం వంటి అంశాల్లో ఆయన ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనున్నారు. పోచంపల్లి శ్రీధర్ రావు అంటే ఎవరో కాదు... ప్రముఖ కార్టూనిస్ట్ గా ఆయన పేరుప్రఖ్యాతులు అందుకున్నారు. ఈనాడు దినపత్రికకు సుదీర్ఘకాలం సేవలు అందించారు. మంతెన సత్యనారాయణ రాజు, పోచంపల్లి శ్రీధర్ రావు ఇద్దరూ రెండేళ్ల పాటు ఈ సలహాదారు పదవుల్లో కొనసాగనున్నారు. ప్రజారోగ్యం, సమాచార వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలనే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకాలు దోహదపడతాయని భావిస్తున్నారు.

# 'పాత బాస్' కోసమే రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టును నిలిపివేశారు: కేటీఆర్



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన 'పాత బాస్', ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబును ప్రసన్నం చేసుకునేందుకే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని నిలిపివేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే మాజీ సీఎం కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే భయంతో పాటు, చంద్రబాబుకు ఆగ్రహం కలుగుతుందనే ఉద్దేశంతోనే రేవంత్ రెడ్డి పనులను ముందుకు సాగనీయడం లేదని ఆయన విమర్శించారు.సోమవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన కేటీఆర్, పాలమూరు ప్రాజెక్టుకు కేవలం 45 టీఎంసీల కేటాయింపులను అంగీకరించడం రాష్ట్రానికి నష్టదాయకమని అన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే కృష్ణా జలాల్లో 299 టీఎంసీలకు అంగీకరించిందని, దాని ఆధారంగానే బీఆర్ఎస్ ప్రభుత్వం కేటాయింపులు పెంచాలని కేంద్రాన్ని కోరిందని గుర్తుచేశారు. కేసీఆర్ చిత్తశుద్ధి వల్లే కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తయిందని, దానిపై ఎన్ని విచారణలు జరిపినా రాజకీయంగా తమకు నష్టం లేదని, నీళ్లు ఇచ్చిందెవరో ప్రజలకు తెలుసని అన్నారు.ఆర్థిక ప్రయోజనాల కోసమే, మర్చంట్ బ్యాంకర్లు, బ్రోకర్ల సలహాతో జీహెచ్‌ఎంసీని మూడు భాగాలుగా విభజించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ చర్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తామని, అసెంబ్లీలో చర్చిస్తామని హెచ్చరించారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందిస్తూ, నిఘా వ్యవస్థలు నెహ్రూ కాలం నుంచి ఉన్నాయని, ప్రస్తుతం ప్రతిపక్ష నేతల ఫోన్లు ట్యాప్ కావడం లేదని సీఎం కచ్చితంగా చెప్పగలరా అని ప్రశ్నించారు.సిట్‌లు, విచారణల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లిస్తోందని కేటీఆర్ విమర్శించారు. ఇటీవలి సర్పంచ్ ఎన్నికల ఫలితాలే కాంగ్రెస్ పాలనపై ప్రజా తీర్పు అని, రెండేళ్లలోనే ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తిరస్కరించారని ఆయన వ్యాఖ్యానించారు.

## ప్రజాభీష్టం మేరకు జిల్లాల పునర్వ్యవస్థీకరణకు

# క్యాబినెట్ ఆమోదం



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయాలు తీసుకుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో మొత్తం 24 అంశాలపై చర్చించి ఆమోదముద్ర వేసినట్లు మంత్రులు అనగాని సత్యప్రసాద్, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోని పలు జిల్లాల స్వరూపాన్ని మార్పులు, చేర్పులు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ మార్పులన్నీ జనవరి 1 నుంచి అమల్లోకి రానున్నాయని వివరించారు.సమావేశం అనంతరం మంత్రులు మీడియాతో మాట్లాడుతూ, ప్రజాభీష్టం మేరకే ఈ నిర్ణయాలు తీసుకున్నామని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 17 జిల్లాల్లో మార్పులు జరిగాయని, 9 జిల్లాలను యథాతథంగా కొనసాగించనున్నామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం ప్రాంతాలను కలిపి ఒక మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేసేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందని వివరించారు. అలాగే, బనగానపల్లె, అడ్డరోడ్డును కొత్త రెవెన్యూ డివిజన్లుగా ఏర్పాటు చేయనున్నారు. అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉన్నప్పటికీ, జిల్లా కేంద్రాన్ని రాయచోటి నుంచి మదనపల్లెకు మారుస్తున్నట్లు ప్రకటించారు. పెనుగొండ పేరును 'వాసవీ పెనుగొండ'గా మార్చే ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించింది.గత ప్రభుత్వం ఎలాంటి శాస్త్రీయత, ప్రజాభిప్రాయం లేకుండా జిల్లాల విభజన చేపట్టిందని, దానివల్ల తలెత్తిన సమస్యలను ఇప్పుడు సరిదిద్దుతున్నామని మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్ విమర్శించారు. పారదర్శకంగా వ్యవహరించి ఉంటే ఈ గందరగోళం ఉండేది కాదన్నారు. పోలవరం పరిసర ప్రాంతాలతో పాటు, రాయచోటిని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని అనగాని తెలిపారు మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ, రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఇచ్చిన హామీల అమలులో వెనకడుగు వేయబోమని స్పష్టం చేశారు. మౌలిక వసతుల కల్పనకు రూ.3 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నామని, కొప్పర్తి, ఓర్వకల్లు వంటి ప్రాంతాలకు పెట్టుబడులు ఆకర్షిస్తున్నామని తెలిపారు. మచిలీపట్నం నుంచి హైదరాబాద్ ఫ్యూచర్ సిటీ వరకు రహదారి నిర్మాణం జరుగుతోందని, కేంద్రం నుంచి రాష్ట్రానికి పూర్తి సహకారం అందుతోందని ధీమా వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలా కాకుండా, పథకాలకు మహనీయుల పేర్లు పెడుతున్నామని, ఈ అంశంపై కూడా క్యాబినెట్‌లో చర్చ జరిగిందని ఆయన పేర్కొన్నారు.జిల్లాల పునర్వ్యవస్థీకరణతో పాటు, సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా రుణాలు తీసుకున్న వారికి ఉపశమనం కల్పించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయడం, విశాఖపట్నంలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు వంటి ఇతర కీలక నిర్ణయాలకు కూడా మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయాలతో పరిపాలన ప్రజలకు మరింత చేరువ అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది

# ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం ప్రకటించాలని మంత్రాలయంలో రాస్తారోకో. -జేపేసీ

## -జిల్లా కేంద్రం కొరకు ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరించేలాగా శ్రీ రాఘవేంద్ర స్వామికి వినతి పత్రం ఇస్తూ వినూత్న గా నిరసన తెలిపిన. జేపేసీ నాయకులు

## ఎమ్మిగనూరు జిల్లా చేసేంతవరకు పోరాటం ఆగదు-జేపేసీ

అక్షర విజేత మంత్రాలయం ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం చేస్తూ మంత్రాలయంలో పర్యాటక కేంద్రం చేస్తూ విమానాశ్రయాన్ని నిర్మించాలనీ డిమాండ్ చేస్తూ ఈరోజు మంత్రాలయం లో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం తో ఎక్కడికక్కడ భారీ ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. ముందుగా రాఘవేంద్ర సర్కిల్ లో రాఘవేంద్ర స్వామి విగ్రహానికి వినతి పత్రం ఇస్తూ వినూత్నంగా నిరసన చేయడం జరిగింది.ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం పాటు మంత్రాలయం పర్యాటక కేంద్రం చేస్తూ ఇక్కడ ఉన్న ప్రజలకు ఉద్యోగ,ఉపాధి కల్పించాలని ఈ ప్రాంతంలో విమానాశ్రయం నిర్మించాలనీ అన్నారు. ఎమ్మిగనూరు జిల్లా కేంద్రం అయితే అటు ఆదోని ఇటు మంత్రాలయం మద్యలో ఎమ్మిగనూరు ఉండటం వలన పెద్ద నగరంగా ఏర్పడుతుంది అన్నారు .అన్ని అర్హతలు ఉన్న యెమ్మిగనూరు జిల్లా కావాలని 5 నియోజకవర్గం లు అభివృద్ధి జరుగుతాయని జేపేసీ నాయకులు రాజేష్, చిన్నిప్రసాద్ ,చార్లెస్, రంగయ్య లు తెలిపారు. ఆదోని జిల్లా కు ఎలాంటి అడ్డు కాదని ప్రభుత్వం ఈ రెండు నియోజకవర్గల మౌలిక భౌగోలిక పరిస్థితులు పరిశీలన చేయాలనీ డిమాండ్ చేశారు.అనువైన



నియోజకవర్గం న్ని జిల్లా గా ప్రకటించాలని జేపేసీ నాయకులు డిమాండ్ చేశారు.లక్షల మంది యెమ్మిగనూరు జిల్లా కు మద్దత్తు ఉన్నారని తెలిపారు. స్వచ్ఛమైన వాతావరణం విశాలామైన రవాణా వ్యవస్థ వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కుల మతాల సమరస్యానికి ప్రతీక వేగంగా అభివృద్ధి జరుగుతున్న ప్రాంతం పదుల సంఖ్యలో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ స్ రోజుకు రెండు పూటలా త్రాగునీరు వంటి మనిషి మనుగడకు అనువైన ప్రాంతం ఎమ్మిగనూరు రంగయ్య తెలిపారు. తక్షణమే మా డిమాండ్ పరిశీలన చేయాలనీ తెలిపారు. రాబోయే రోజులు యెమ్మిగనూరు జిల్లా పై నిర్లక్ష్యం చేస్తే ప్రభుత్వ పాలక పక్షాలకు తీవ్ర నిరసనలు ఉంటాయని అన్నారు. ఇది 5 నియోజకవర్గల ప్రజల



ఆకాంక్ష అని ప్రత్యక్షంగా మా ఉద్యమానికి సంఘీభావం తెలపాలని హెచ్చరించారు.కేవలం జిల్లా కేంద్రం ఒకటే ఉద్యమం చేయడం లేదు అన్ని పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఐదు నియోజకవర్గాల్లో అభివృద్ధి చేయాలని అందులో భాగంగానే ఆదోని ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని అలాగే పత్తికొండను వాణిజ్య వ్యాపార కేంద్రంగా ఏర్పాటు చేయాలని, ఆలూరు లో వేదవతి నిర్మించే లక్షల ఎకరాలకు నీరు ఇవ్వాలని, ఆర్ డి ఎస్ కుడికాలువ ను నిర్మించి తాగునీరు సాగునీరు అందించాలని డిమాండ్లతో ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు కార్యక్రమం లో మంత్రాలయం నియోజకవర్గం నాయకులు ఉసెని రంగస్వామి చితనంద లైక్కీ రామ్ నాని బతుకమ్మ గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు

# 4వసారి జిల్లా కార్యదర్శిగా అబ్దుల్ లతీఫ్

## -యూటీఎఫ్ నంద్యాల జిల్లా 4వ కౌన్సిల్ సమావేశాలు విజయవంతం



ప్యాపిలి (అక్షర విజేత): యూటీఎఫ్ 4వ కౌన్సిల్ సమావేశాలు నిన్న నంద్యాల పట్టణంలోని నేషనల్ పీజీ కళాశాలలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సమావేశాల్లో రాష్ట్ర, జిల్లా నాయకులు పాల్గొని విద్యారంగంలో నెలకొన్న సమస్యలు, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.అనంతరం నంద్యాల జిల్లా నూతన కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా, జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు హాజరయ్యారు. ఎన్నికల అధికారిగా యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, ఎన్నికల పరిశీలకునిగా సుబ్బారెడ్డి వ్యవహరించారు.యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ చేపడుతున్న పోరాటాలు, ఉద్యమాలు, ముఖ్యంగా ఉపాధ్యాయులకు అందిస్తున్న విస్తృత సేవలు, అలాగే సామాజిక స్పృహలో భాగంగా ఇటీవల నంద్యాల రవికుమార్‌కు రూ.50,000 ఆర్థిక సహాయం అందించడం వంటి కార్యక్రమాలను గుర్తించి, గతంలో మూడు పర్యాయాలు జిల్లా కార్యదర్శిగా సేవలందించిన అబ్దుల్ లతీఫ్‌ను మరోసారి (4వసారి) జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ ప్యాపలి మండల గౌరవాధ్యక్షులు శేషయ్య, అధ్యక్షులు రాజేంద్ర, సహాధ్యక్షులు నాగమణి, రహీం, ఆర్థిక కార్యదర్శి సాలయ్యతో పాటు మదన్ గోపాల్, వెంకటేశ్వర రావు, మద్దయ్య నాయుడు, రమేష్ నాయుడు, అమీర్ బాషా, ఆంజనేయ ప్రసాద్, బాషా, మద్దిలేటి తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం




అక్షరవిజేత.. చింతలపూడి:-
భావి భారత్ భవిష్యత్తును కాపాడటమే లక్ష్యంగా "ప్రొటెక్షన్ టుడే సెక్యూర్ టుమారో " అనే నినాదంతో బాల్య వివాహాల నిర్మూలన మరియు పర్యావరణ పరిరక్షణ పై న్యాయ అవగాహన కార్యక్రమాన్ని సోమవారం ఉదయం చింతలపూడి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంస్థ సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి కె.రత్న ప్రసాద్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు పిల్లల శారీరక-మానసిక ఎదుగుదలకు తీవ్ర హానిని కలిగిస్తాయని తెలిపారు. బాలల హక్కుల పరిరక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన పెంపొందితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన న్యాయ అంశాలపై విద్యార్థులకు వివరించి, ప్రతి ఒక్కరూ చట్టబద్ధంగా పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి .క్రాంతి కుమార్ మాట్లాడుతూ, బాల్య వివాహాల నివారణలో పోలీసు శాఖ పాత్రను వివరించటమే కాకుండా, విద్యార్థుల కు కెరియర్ గైడెన్స్ ఇచ్చారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. శ్రీనివాసరావు విద్యార్థులు సామాజిక బాధ్యతతో చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. యం ఇ వో శ్రీ కిరణ్ , ఐటీసీ కౌన్సిలర్ శ్రీ ఎన్. అశోక్ మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులుగా మారి సమాజంలో మార్పుకు దోహదపడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, అవగాహన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌కు సంధించి శిక్షణ కార్యక్రమం



వలేటివారిపాలెం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల పరిధిలోని బిఎల్వో లు, బూట్ లెవెల్ అధికారులకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మార్వో నయిమ్ అహ్మద్ మాట్లాడుతూ చనిపోయిన వారి ఓట్లను గుర్తించి తొలగించాలని అన్నారు. అర్హులైన ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ ప్రసాదు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# న్యూ ఇయర్ వేడుకల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## -మంత్రాలయం సిఐ పుల్లెం రామానుజులు



అక్షర విజేత మంత్రాలయం కర్నూలు జిల్లా మంత్రాలయం మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మంత్రాలయం సిఐ రామానుజులు తెలిపారు. డిసెంబర్ 31వ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు టపాసులు, నిషేధించబడినవి యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం రహదారులను బ్లాక్ చేసి వేడుకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసి వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ అయ్యేవిధంగా కఠిన చర్యల తప్పవు. ముఖ్యంగా యువత యొక్క తల్లిదండ్రులు రాత్రి వేళల్లో వారి యొక్క పిల్లలు ఎక్కడున్నారనే విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించడం అయినది. పుల్లెం రామానుజులు మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్

# ప్రతీ భక్తుడికి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా ఏర్పాట్లు చేయాలి

## -ఎలాంటి అవాంఛనీయ సంఘటలను జరగకుండా పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి -రద్దీ, తోపులాటలు లేకుండా క్యూ లైన్ల నిర్వహణ ఉండాలి

## -ద్వారకాతిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి దర్శన ఏర్పాట్లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి

అక్షరవిజేత,.ద్వారకాతిరుమల:- ముక్కోటి ఏకాదశి రోజున ప్రతీ ఒక్క భక్తుడుకి సంతృప్తికరమైన దర్శనం కలిగేలా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలనీ జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. ద్వారకా తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు దర్శన ఏర్పాట్లను సోమవారం జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ , గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. అనంతరం దేవాలయ అతిథి గృహంలో అధికారులతో దర్శన ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ, ఎమ్మెల్యే లతో కలిసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశి రోజున శ్రీవారిని 35 వేల మందికి పైగా భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున, భక్తుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని అందుకు తగినవిధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. క్యూ లైన్లలో భక్తులు రద్దీ కారణంగా ఎలాంటి తోపులాటలు లేకుండా జరగకుండా చూడాలని, గర్భిణీలు, చిన్న పిల్లలు, వయోవృద్ధులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలన్నారు. ఏ భక్తుడుకైన అనారోగ్యం కారణంగా అత్యవసర పరిస్థితి ఏర్పడితే తక్షణమే తీసుకోవలసిన చర్యలపై విధులలో ఉన్న సిబ్బందికి అవగాహన కలిగించాలని, అంబులెన్స్, వైద్య సిబ్బంది ఉన్న ప్రదేశం గురించి విధి నిర్వహణలో ఉన్న సిబ్బందికి తెలిసేలా చూడాలన్నారు. క్యూ లైన్ లను సక్రమ నిర్వహణకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఉచిత దర్శనం, 100, 200, 500 రూపాయల దర్శనాలకు ప్రత్యేక కౌంటర్లు, క్యూ లైన్లు ఏర్పాటుచేసి, క్యూ లైన్లలో రద్దీ లేకుండా చూడాలన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, భక్తుల సంఖ్యకు తగిన విధంగా త్రాగునీరు, టాయిలెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలన్నారు. భక్తులు దర్శనానికి వెళ్లే మార్గం, తిరిగి బయటకు వచ్చే మార్గాలు, కంపార్టుమెంట్లు, క్యూ లైన్ల వెంబడి తోపులాటలు జరగకుండా సిసి కెమెరాలతో పర్యవేక్షించాలని, ఎక్కడైనా తోపులాట జరిగితే వెంటనే భద్రతా సిబ్బంది పరిస్థితిని నియంత్రించి, సాధారణ స్థితికి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రసాదం తయారీ ప్రదేశంలో ఎటువంటి అపరిశుభ్రత లేకుండా చూడాలన్నారు. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె. ప్రతాప్ శివకిశోర్ మాట్లాడుతూ ముక్కోటి ఏకాదశికి శ్రీవారిని దర్శించుకునే భక్తుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. భద్రతను పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు. కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి సిసి కెమెరాల ద్వారా అన్ని ప్రదేశాలలో పరిస్థితిని పర్యవేక్షించాలని, ఎక్కడైనా అవాంఛనీయ సంఘటలను జరిగే అవకాశం ఉందన్న



అనుమానం వచ్చిన వెంటనే భద్రతా సిబ్బంది తక్షణమే స్పందించి అందుకు నియంత్రణ చర్యలు తీసుకోవాలన్నారు. భక్తుల సంఖ్యకు తగిన విధంగా ప్రసాదాలు తయారీ ఉండాలని , అంతేకాక ప్రసాదం, సెల్ ఫోన్, లగేజి కౌంటర్లు పెంచాలన్నారు. భక్తులను ముందుగా కంపార్ట్మెంట్ లలో ఉంచాలని, క్యూ లైన్లలో రద్దీ లేకుండా కంపార్ట్మెంట్ల నుండి భక్తులను దర్శనానికి అనుమతించాలన్న. గోపాలపురం శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ ఏ ఒక్క భక్తుడికి అసౌకర్యం కలగకుండా గత సంవత్సరం కన్నా మెరుగ్గా ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీవారిని దర్శించుకునేందుకు ఆధ్యాత్మిక భావనతో వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. గత సంవత్సరం 35 వేల మంది భక్తులు విచ్చేశారని, ప్రస్తుత ముక్కోటి ఏకాదశికి



అంతకుమించి అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకునే అవకాశం ఉన్నందున అందుకు తగిన విధంగా ఏర్పాట్లను పరిశీలించవలసిందిగా కోరిన వెంటనే వచ్చి, ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ లకు ఎమ్మెల్యే కృత్ఞతలు తెలియజేసారు. జంగారెడ్డిగూడెం ఆర్డీఓ రమణ, డిఎంహెచ్ఓ డా. పి .జె. అమృతం, డిఎస్పీ శ్రావణ్ కుమార్, ట్రైనీ ఐపిఎస్ జయ శర్మ, దేవాలయ బోర్డు చైర్మన్ ఆలయ అనువంశిక ధర్మకర్త ఎస్.వి. ఎన్ . ఎన్ . నివృతరావు ఈఓ ఎన్ .వి.ఎస్. ఎన్ . మూర్తి, ఈఈ డి . వి. భాస్కర్, తహసీల్దార్ జె.వి. సుబ్బారావు, ఎంపిడిఓ ప్రకాష్, సర్పంచ్, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యూ లైన్లు, కంపార్ట్మెంట్ లు, ఆలయం నుండి బయటకు వచ్చే మార్గాలు, పార్కింగ్, ఆలయంలో ఉత్తరద్వార దర్శనం వద్ద ఏర్పాట్లు లను ఎస్పీ, ఎమ్మెల్యేతో కలిగి కలెక్టర్ పరిశీలించారు.

# ట్రాఫిక్ నియంత్రణపై వ్యాపారస్తులకు అవగాహన

## -వ్యాపారస్తులు, తోపుడు బండ్ల నిర్వాహకులకు సూచనలు

## -రోడ్డు ఆక్రమణలు సహించేది లేదని హెచ్చరిక

## బస్టాండ్‌లో అక్రమ పార్కింగ్‌పై కఠిన చర్యలు200 వాహనాలపై రూ.35 వేల జరిమానా

## హెల్మెట్ తప్పనిసరి త్రీబుల్‌కు నో ఎంట్రీఎస్ఐ నాగార్జున

ప్యాపిలి (అక్షర విజేత): స్థానిక మండల కేంద్రంలో మర్చంట్ వ్యాపారస్తులు, కిరాణా,బట్టల, ఎరువు, పెయింట్, ఎలక్ట్రికల్ షాపుల నిర్వాహకులు, తోపుడు బండ్ల పండ్ల వ్యాపారస్తులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు.సోమవారం ఎస్సై నాగార్జున మాట్లాడుతూ దుకాణాల ముందు రోడ్డుపై వాహనాలు నిలపకుండా ఫుట్‌పాత్‌ను వినియోగించాలని, లోడింగ్అన్‌లోడింగ్ సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లోనూ, పట్టణంలోనూ తోపుడు బండ్లను కేటాయించిన ప్రదేశాల్లోనే ఉంచాలని తెలిపారు.రోడ్డుపై సంచరించే పశువుల వల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలిగితే వాటి యజమానులే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన



చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బస్టాండ్ ఆవరణలో ద్విచక్ర వాహనాలను అక్రమంగా పార్కింగ్ చేయడంతో బస్సుల రాకపోకలకు ఆటంకం కలుగుతుండటంతో ఇప్పటి వరకు 200 వాహనాలపై రూ.35 వేల జరిమానా విధించినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని 30 బైక్‌లను ఆర్టీవో అధికారులకు అప్పగించినట్లు చెప్పారు. స్థానిక



పోలీస్ స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, ఒకే బైక్‌పై ముగ్గురు ప్రయాణించరాదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని కోరారు

# నవరింగ్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు

## షేక్ జలీల్ పై అక్రమంగా పెట్టిన కేసులకు నిరసనగాకేంద్రంలోని బిజెపి మినహా

## జాతీయ పార్టీలను కూడకట్టుకొని2026 మార్చి 5వ తేదీన భారత్ బంద్ కు పిలుపు







మంగళగిరి–అక్షర విజేత: పిలుపు ఇవ్వటం జరిగిందని షేక్ జలీల్ తెలిపార సోమవారం మంగళగిరి గౌతమ బుద్ధా రోడ్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి.నివాళు లర్పించారు అనంతరం జలీల్ మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి పార్టీ మినహాయించి మిగిలిన అన్ని జాతీయ పార్టీలతో కలిసి భారత్ బంద్ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు భారత స్వాతంత్రం కోసం మా ముత్తాతలు, తాతలు పోరాటాలు చేశారన్నారు. ఏ పార్టీ పోటీ చేయని విధంగా నవరంగ్ కాంగ్రెస్ పార్టీ 28 రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతాల్లో పోటీ చేయటం జరిగిందని జలీల్ పేర్కొన్నారు రాష్ట్రంలో బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పాలన కాకుండా రెడ్ బుక్ చేస్తున్నారని జలీల్ విమర్శించారు. కూటమి ప్రభుత్వం అండ దండలతో చినకాకాని గ్రామానికి చెందిన భూములను వెంకటేశ్వరావు మరో ఐదుగురు రైతులు నాకు అమ్ముతానని రెండు విడతలుగా కోటి 50 లక్షలు అడ్వాన్స్ కింద తీసుకున్నారని వారంతా రిజిస్ట్రేషన్ రాకుండా నన్ను మోసం చేశారని జలీల్ ఆరోపించారు.వాస్తవానికి చిన్న కాకాని చెందిన భూములు ముక్తి మహమ్మద్ వారసులు, బంధువులు జిల్లా హైకోర్టులో వారికి అనుకూలంగా తీర్పు వచ్చిన అగ్రకుల దురంకారంతో ఆభూములను కబ్జా చేశారని, నన్ను బెదిరించారని జలీల్ ఆందోళన వ్యక్తం చేశారు. నాపై అక్రమంగా ఆరు సెక్షన్లు కింద కేసులు నమోదు చేసి రిమాండ్ ఇచ్చి 22 రోజులు పాటు జైల్లో ఉన్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నన్ను మోసం చేశారని ఆరోపిస్తూ నాపైన చినకాకాని రైతులు పెట్టినఅక్రమ కేసులను.ఎత్తివేయాలని.కోరుతూ.మీడియాసమావేశ ంఅనంతరం మంగళగిరి రూరల్ పోలీస్ స్టేషన్లో అక్రమంగా కేసులు పెట్టిన వారిపై కేసులు నమోదు చేసి ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలని కోరుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సంఘటనపై పూర్తిగా విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని పోలీసు అధికారులను జలీల్ ప్రాధేయపడ్డారు.మార్చి 5వ తేదీన దేశవ్యాప్త బంద్ కు రాజకీయ పార్టీ,నాయకులు,వ్యాపార.సంస్థలు,లారీయజమానుల ం ప్రజలు సహకరించాలని షేక్ జలీల్ విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నవరంగ్ కాంగ్రెస్ పార్టీ.నాయకులు,కార్యకర్తలు,అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించిన జేఏసీ

# ఆదోని జిల్లా చెయ్యకపోతే మిలిటెంట్ ఉద్యమాలకు సిద్ధం

### ఆదోని జిల్లా సాధనకై స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తాం - ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో కలెక్టర్.ఏ సిరి కు వినతి






అక్షర విజేత ఎమ్మిగనూరు

ఆదోని జిల్లా ఏర్పాటుకై ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఐదు నియోజకవర్గాల విద్యార్థి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కర్నూల్ కలెక్టరేట్ ముట్టడి చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు ఆఫ్రిది రఘు ఉదయ్ తిరుమలేష్ ఖాజా రమేష్ ఉదయ్ కృష్ణ దస్తగిరి అఖండ మాట్లాడుతూ ఆదోని ప్రాంతాన్ని జిల్లా చేసేంతవరకు ఉద్యమాలు ఆపబోమని అవసరమైతే సీఎం చంద్రబాబు ఇల్లు ముట్టడి కూడా చేస్తామని హెచ్చరించారు ముఖ్యంగా కర్నూల్ పశ్చిమ ప్రాంతం అయినా మంత్రాలయం, ఎమ్మిగనూర్, ఆదోని ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాలలో కరువు వలసలు ఆగాలన్న నిరక్షరాస్యత శాతం తగ్గాలన్న ఆదోని ని జిల్లా చేయాల్సిందే అని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ముఖ్యంగా యాక్సిడెంట్,గర్భవతులు గుండెపోటు మరణాలు తగ్గాలంటే విద్య వైద్యం వ్యవసాయ రంగం బాగు పడాలంటే ఆర్ డి ఎస్ కుడి కాలువ, గుండ్రేవుల, వేదవతి , సమాంతర కాలువ, ప్రాజెక్టులను పరిగెత్తిన పూర్తి చేయాలని ఎమ్మిగనూరు పట్టణంలో విద్యారంగాన్ని అభివృద్ధి చేస్తూ హార్టికల్చర్ మరియు వెటర్నరీ యూనివర్సిటీలో ఏర్పాటు టెక్స్టైల్ పార్క్ నిర్మాణం చేపట్టాలని పత్తికొండ నియోజకవర్గంలో జ్యూస్ ఫ్యాక్టరీని పూర్తి చేయాలని నేషనల్ హైవే లను కలుపుతూ వేగవంతమైన సూపర్ ఎక్స్ప్రెస్ హైవే ను ఏర్పాటు చేయాలని ఈ ప్రజా ఆకాంక్ష నెరవేరాలి అంటే పశ్చిమ ప్రాంతమైన ఆదోనిని జిల్లా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోకి దూసుకు వెళ్లడానికి ప్రయత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకోవడం జరిగింది తోపులాట అనంతరం జిల్లా కలెక్టర్ ఎ. సిరి విద్యార్థి సంఘాల దగ్గరకు వచ్చి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రాయలసీమ విద్యార్థి సంఘాల జేఏసీ నాయకులు సీమ కృష్ణా ,భాస్కర్ ,రవి తదితరులు సంఘీభావం తెలపడం జరిగింది

## న్యూ ఇయర్ రోజు పోలీస్ పర్మిషన్ లేకుండా డీజే సౌండ్స్

# ఫైర్ క్యాంప్ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు,

## అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ హిమగిరి..



అక్షర విజేత అరకులోయ.. అరకు వేలి మండల కేంద్రంలో గల అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ పోలీస్ ఎల్ హిమగిరి, సోమవారం ఒక ప్రకటన ద్వారా అరకు ప్రజలందరికీ ముందుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరకు సర్కిల్ పరిధిలో .దుంబ్రిగూడ.అనంతగిరి మండల ప్రజలకు. లాడ్జి. రిసార్ట్స్ .హోటల్స్ మరియు అరకు కు వచ్చే పర్యాటకులకు పోలీస్ వారు విజ్ఞప్తి డిసెంబర్ 31 నా న్యూ ఇయర్ సెలబ్రేషన్ చేసుకుంటున్నా ప్రజలు మరియు పర్యాటకులు సర్కిల్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు అసంఘిక కార్యక్రమాలు మరియు అశ్లీల కార్యక్రమాలు జరగకుండా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా అలాగే ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ ఉండాలని లాడ్జిస్. రిసార్ట్స్. మరియు గెస్ట్ హౌస్ లో అలాగే బహిరంగ ప్రదేశాలలో ఎటువంటి పోలీస్ వారి పర్మిషన్ లేకుండా డీజే. సౌండ్స్ గాని ఫైర్ క్యాంప్స్ గాని నిర్వహిస్తే వారిపై కఠిన చర్య తీసుకోబడును మరియు మందు తాగి రోడ్లమీద రేస్ డ్రైవింగ్ అలాగే ట్రాఫిక్ కు అంతర్యం కలిగిస్తే వాళ్లపై పోలీస్ కేసులు పెట్టడం జరుగుతుంది. కావున ప్రతి ఒక్కరూ మీయొక్క కుటుంబ సభ్యులతో కలిసి మీ ఇంట్లోనే న్యూయార్ సెలబ్రేషన్స్ జరుపుకోవాలి అరుకు సర్కిల్ ప్రజలు మరియు అరకు వచ్చే పర్యటకులకు ముందస్తుగా పోలీస్ వారి విజ్ఞప్తి.

## పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉచిత

## ఆన్‌లైన్ కోచింగ్ ప్రత్యేక చర్యలు చేపట్టిన అరకు పోలీస్ శాఖ

అక్షరవిజేత,అరకులోయ :అరకు వ్యాలీ మండల కేంద్రంలో సీపీ, ఎస్ఐ, డీఎస్సీ, పరీక్షలకు సిద్ధం అవుతున్న అభ్యర్థులకు ఉచితంగా ఆన్లైన్ కోచింగ్ అందించేందుకు అరకు పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది, అరకు వ్యాలీ మండలంలో సోమవారం సుమారు 150 మంది దరఖాస్తులను స్వీకరించి అభ్యర్థులకు అరకు పోలీస్ స్టేషన్ గ్రౌండ్‌లో ఎంపిక పరీక్ష నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని అరకు వ్యాలీ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి. గోపాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందస్తుగా కాకినాడకు చెందిన శ్యామ్ ఇన్స్టిట్యూట్ వారితో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం, ఎంపికైన అభ్యర్థులకు త్వరలోనే ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందించనున్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.పరీక్షకు హాజరైన అభ్యర్థులు, అరకు వ్యాలీ పోలీస్ వారు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ లక్ష్య సాధనకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం వల్ల గ్రామీణ ప్రాంత యువతకు ఎంతో మేలు చేకూరుతుందని అభ్యర్థులు అభిప్రాయపడ్డారు.



# ప్రకృతి వ్యవసాయం ద్వారా ప్రజలకు లాభాలతో పాటు ఆరోగ్యం బాగుంటుంది

## -ఏఎంసీ చైర్మన్ జిఎం రాజు.

రామకుప్పం, అక్షరవిజేత:-ప్రకృతి వ్యవసాయం ద్వారా బహుళ ప్రయోజనాలు పొంది ప్రజలు అధిక లాభాలు తోపాటు ఆరోగ్యం కూడా బాగుంటుందని కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జీఎం రాజు పేర్కొన్నారు. కుప్పం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రామకుప్పం మండల వెలుగు సమాఖ్య కార్యాలయం వద్ద రైతులకు మరియు అధికారులకు ప్రకృతి వ్యవసాయ సాగుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఎంసీ చైర్మన్ రాజు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రజలు రసాయనిక ఎరువుల ద్వారా పండించిన కూరగాయలను తినడం ద్వారా అనేక ఆరోగ్యపరమైన సమస్యలకు గురవుతున్నారని పూర్వికుల కాలం నుండి అనుసరిస్తున్న సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించిన కూరగాయలు మరియు చిరుధాన్యాలు వాడకం వలన ఆరోగ్యం బాగుండడంతో పాటు శారీరక సమతులను పాటించే వాళ్ళమవుతామని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం పండించే రైతులను ఆదుకునేందుకు ప్రత్యేక రాయితీలను ప్రకటిస్తుందని వీటిని ప్రజల్లోకి మరియు రైతులకు చేరదీసి ప్రజలు ప్రకృతి సేద్యం పట్ల ఆకర్షితులయ్యేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో రామకుప్పం మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు ఆంజనేయ రెడ్డి,మాజీ సర్పంచ్ మాజీ ఏఎంసీ ఉపాధ్యక్షుడు పివి. సీతాపతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పవన్ కుమార్, మునేంద్ర నాయక్ ,మాజీ ఎంపిటిసి అల్లిశీను, కో క్లస్టర్ శంకర్ చలం, నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు హనుమంతు, వీరనాగపురం నాగరాజు, ఏపీవో గణేష్, ఏపిఎం శ్రీనివాస్ మూర్తి, వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున రైతులు పాల్గొన్నారు.



# న్యూ ఇయర్ వేడుకల ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలి

## -మంత్రాలయం సిఐ పుల్లెం రామానుజులు

అక్షర విజేత మంత్రాలయం

కర్నూలు జిల్లా మంత్రాలయం మండల కేంద్రంలో వివిధ గ్రామాలలో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ప్రశాంతంగా జరుపుకోవాలని మంత్రాలయం సిఐ రామానుజులు తెలిపారు.డిసెంబర్ 31వ అర్ధరాత్రి నుంచి ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా డీజేలు టపాసులు, నిషేధించబడినవి యువత మద్యం మత్తులో వాహనాలు నడపడం రహదారులను బ్లాక్ చేసి వేడుకలు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.అదేవిధంగా ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, సైలెన్సర్లను తీసి వాహనాలను నడిపితే వాహనాలు సీజ్ అయ్యేవిధంగా కఠిన చర్యల తప్పవు. ముఖ్యంగా యువత యొక్క తల్లిదండ్రులు రాత్రి వేళల్లో వారి యొక్క పిల్లలు ఎక్కడున్నారనే విషయాన్ని గ్రహించి వారిని బయట తిరగకుండా చూసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించడం అయినది. పుల్లెం రామానుజులు మంత్రాలయం సర్కిల్ ఇన్స్పెక్టర్





## కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ



కంభం డిసెంబర్ 29

షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు కాటమాల చెన్నకేశవరావు ఆధ్వర్యంలో 2026 సంవత్సరం డైరీ మరియు క్యాలెండర్ ను సోమవారం విజయవాడలోని అంబేద్కర్ స్థాపించిన రిపబ్లిక్ అన్ పార్టీ ఆఫీసులో ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా ఐఏఎస్ రిటైర్డ్ ఎక్స్ ఎస్ సి కమిషన్ సెక్రెటరీ ఆర్ సుబ్బారావు, మరియు రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు దేవి ప్రసాద్ పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ స్పూర్తిని దళితులకు ఈ డైరీ క్యాలెండర్ ద్వారా తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.ఈ డైరీలో క్యాలెండర్లో అంబేద్కర్ కు సంబంధించిన అలాగే ఎస్సీ ఎస్టీకి సంబంధించిన సమాచారము ఎంతో ఉంది అని ఎస్సీ ఎస్టీలు ఈ డైరీని క్యాలెండర్ను చదువుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు అడ్వకేట్స్ మరియు కమిటీ మెంబర్స్ కర్రీ రమేష్ బాబు, అల్లూరయ్య, అవిజా సంజీవరావు, కాటమల అజిత్ కుమార్, అడ్వకేట్ కాటమల హవిలా రాణి, తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి



.కడియం ప్రతినిధి,వై,నరేష్ మండల కేంద్రమైన కడియం రైల్వే స్టేషన్ సమీపంలో సోమవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు ఆదేశానుసారం ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న, ఏఎస్ఐ నాగేశ్వరరావు, కానిస్టేబుల్స్ మల్లికార్జున, వెంకట్ లు సంఘటనా స్థలానికి వెళ్లి వివరాలు సేకరించారు. మండలంలోని జేగురుపాడు గ్రామ శివారు పాముల మెట్ట, జగనన్న కాలనీకి చెందిన జగతా గంగాధరం కుమారుడు జగతా శివ (19) ప్రమాదంలో మరణించినట్లు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ధనలక్ష్మి ప్రసన్న తెలిపారు.

## టీడీపీ కుటుంబాలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శ









ఉలవపాడు, ఉలవపాడులో ఇటీవల కన్నుమూసిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం పరామర్శించారు. ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ దార్ల మల్లికార్జున ఇటీవల గుండెపోటుతో కన్నుమూశారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మల్లికార్జున ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. మల్లికార్జున కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మల్లికార్జున అకాల మరణం పార్టీకి తీరని లోటు అని, పార్టీకి ఆయన ఎంతో సేవ చేశారని ఎమ్మెల్యే నాగేశ్వరరావు కొనియాడారు.మరో నాయకుడు చింతల సింగయ్య మాతృమూర్తి రాములమ్మ ఇటీవల మరణించగా, ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారి ఇంటికి వెళ్లి సింగయ్యను పరామర్శించారు. ఉలవపాడుకు చెందిన టిడిపి కార్యకర్త బొందు వెంకటరమణ ఇటీవల చనిపోగా ఆయన భార్య పద్మ, ఇతర కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే నాగేశ్వరరావు పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో ఉలవపాడు మండల పార్టీ టిడిపి అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, పార్టీ నాయకులు అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, దాసరి వెంకటరావు సన్నిబోయిన ప్రభావతమ్మ, దార్ల యలమందమ్మ, ఎస్కే బాబు ఖాదర్ భాష, పసుపులేటి రాము ఇతర నాయకులు పాల్గొన్నారు

## పేదవారికి దుప్పట్లు పంపిణీ చేసిన ఐ.ఎఫ్.సి ఫౌండేషన్

కందుకూరు, :కుల,మతాలకతీతంగా గత ఐదు సంవత్సరాల నుండి ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు వస్తున్న ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో చలి తీవ్రత ఎక్కువ ఉన్న పట్టణ శివారు ప్రాంతాల్లో కొంత మంది వృద్ధులు, పిల్లలు కప్పుకోవడానికి దుప్పటి లేక ఇబ్బంది పడుతున్న వారి పరిస్థితి చూసి చలించి పేదవారికోసం ఒక మంచి ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చేసి తద్వారా బ్లాంకెట్లు దాతల సహకారంతో పంపిణీ చేయడం జరిగింది అని సెక్రటరీ షంషేర్ అన్నారు.అలాగే ప్రతి ఇంటి నుండి సేకరించిన పాత బట్టలు కూడా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రెసిడెంట్ సాజిద్, ట్రజరర్ హాఫీజ్, అయూబ్ ఖాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు









## సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్‌లో క్రిస్మస్ సందడి.

కడియం ప్రతినిధి,వై.నరేష్ కడియం మండలం కడియపులంక గ్రామంలో సెయింట్ జాన్స్ లూథరన్ చర్చ్ లో క్రిస్టమస్ వేడుకలను సంఘ ఆధ్వర్యంలో ఉదయం 10 గంటల నుండి ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగింది సాయంత్రం 6 గంటల నుండి క్రిస్టమస్ ఆనంద వేడుక సంఘ కాపరి రెవరెండ్ జీ వరప్రసాద్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఏపీఐఐసీ సభ్యులు మార్గాన్ని సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడం సంతోషం కరంగా ఉందన్నారు. మానవాళి రక్షణకొరకు క్రీస్తు భువి పై జన్మించిన శుభదినమే క్రిస్మస్ అని అన్నారు. వాక్య సందేశాన్ని పాస్టర్ ఆర్ డేవిడ్ రాజ్, అందించారు ఆయన ప్రసంగంలో ఏసు క్రీస్తు జన్మ వెనుక ఉన్న అసలు సందేశాన్ని వివరించారు. ప్రేమ, క్షమ, త్యాగం, మానవత్వం వంటి విలువలు ఈ ప్రపంచానికి ఎంత అవసరమో ఆయన తన ఉపన్యాసంలో స్పష్టంగా చెప్పారు. అనంతరం సంఘంలో బాలబాలికల ప్రత్యేక గీతాలతో క్రీస్తును కీర్తించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిధులు పల్ల సుబ్రహ్మణ్యం, మార్గాన్ని ఏడుకొండలు, పులిదండి సుందరరాజు మరియు సి ఆర్ వీరవల్లి నవీన్ కుమార్ డెలికేట్ కప్పుల విజయ్ కుమార్, సంఘ ట్రెజరర్ సబ్బుతి అబ్బులు మాస్టర్ సంఘ పెద్దలు, స్త్రీల సమాజం, సండే స్కూల్ సమాజం, యూత్ సభ్యులు, మరియు గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## మాగుంట సుబ్బరామరెడ్డి జ్ఞాపకార్థం రక్తదాన శిబిరం



కావలి ;యం యస్ ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం స్వర్గీయ మాగుంట సుబ్బరామరెడ్డి జ్ఞాపకార్థం"రక్తదాన శిబిరం" ఏర్పాటు చేసారు.విద్యార్థులు,అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ టి.ఉమమాట్లాడుతూ ప్రతి సంవత్సరం కళాశాలలో స్వర్గీయ సుబ్బారామిరెడ్డి జ్ఞాపకార్థంవారివర్ధంతి రోజున రక్తదాన శిబిరం కావలి రెడ్ క్రాస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తామని, ఈ సంవత్సరంవర్ధంతి రోజునతుఫాన్ కారణంగా వాయిదా పడటంతో ఈ రోజు నిర్వహిస్తున్నామని అన్నారు.జ్యోతి ప్రజ్వలనతో ఈ కార్యక్రమాన్ని కావలి రెడ్ క్రాస్ ట్రెజరర్ ఆరికట్ల మధుసూధన రావు, వైస్ చైర్మన్ కె.హరినారప రెడ్డి ప్రారంభించారు. రెడ్ క్రాస్ సిబ్బంది,రెడ్ క్రాస్ లైఫ్ నెంబర్ గడ్డం శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ టి ఉమ,వైస్ ప్రిన్సిపల్ కిరణ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రక్తదానంచేసిన వారికి హెచ్ డి యఫ్ సి బ్యాంక్ వారు బహుమతులు అందించారు.

## మాలకొండకు హుండీల ద్వారా ఆదాయం రూ.61,38,701

వలేటివారిపాలెం మండలంలోని మాలకొండలో ప్రసిద్ధి చెందిన శ్రీమాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలోని హుండీలలో భక్తులు సమర్పించిన కానుకలు లెక్కించగా నగదు రూ. 61,38,701లు ఆదాయంగా వచ్చినట్లు ఆలయ ఉపకమీషనరు, కార్యనిర్వహణాధికారి చంద్రశేఖర్ తెలిపారు. పర్యవేక్షణాధికారిగా గుంటూరు దేవాదాయశాఖ సహాయ కమీషనర్, జ్యూయలరీ వెరిఫికేషన్ ఆఫీసర్ సైదమ్మ బాయి సమక్షంలో హుండీలను తెలిసి కానుకలు లెక్కించారు. కానుకల ద్వారా రూ. 58.87,491, అన్నదాన హుండీల ద్వారా రూ.2,51,270లు, భక్తులు నగదు కానుకగా సమర్పించారని చెప్పారు. బంగారం 83 గ్రాములు, వెండి 601 గ్రాములు, విదేశీ కరెన్సీ 143 డాలర్లు ఆదాయంగా సమకూరిందని తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో దేవస్థానం సిబ్బంది, బ్రాహ్మణులు పాల్గొన్నారు.







## ఆదోని జిల్లాగా ప్రకటించాలని ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడుతో జేపీసీ నాయకులు రామతీర్థం అమ్రేష్. మీనాక్షి నాయుడు. గుడిసె కృష్ణమ్మ. రాజన్న .గణేష్



అక్షర విజేత ఎమ్మిగనూరు

ఆదోని జిల్లా ఏర్పాటు సాధన కోసం ప్రభుత్వంతో చర్చల కోసం ఆదోని టిడిపి ఇన్ చార్జి మీనాక్షి నాయుడు , టిడిపి కర్నూలు జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ గార్ల ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా ఇన్ చార్జ్ మంత్రి నిమ్మల రామానాయుడు ని రాష్ట్ర సచివాలయంలో ఆదోని జిల్లా సాధన జెఏసి నాయకులు కలిసి ఆదోని ప్రాంత ప్రజల ఆకాంక్ష అయిన ఆదోని జిల్లా ఏర్పాటు కోసం వినతి పత్రం సమర్పించి చర్చించారు.ఆదోని జిల్లా కోసం గత ఆరేళ్లుగా జరుగుతున్న పోరాటం, ఆదోని జిల్లా ఆవశ్యకత గురించిన ఫైలు మంత్రి కి అందజేయటం జరిగింది. ఆదోని జిల్లా ఏర్పాటు పై ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు ఆందోళన విరమించేది లేదని మంత్రి కి జేఏసి నాయకులు స్పష్టం చేశారు. కొత్త జిల్లాల నోటిఫికేషన్ విడుదల అయిన తర్వాత ఆదోని జిల్లా డిమాండ్ వచ్చినందున ప్రస్తుతం ఆదోని జిల్లా ఏర్పాటు విషయం పరిశీలించలేకపోయామని, ఆదోని జిల్లా ఏర్పాటు చేస్తే మిగతా కర్నూలు జిల్లాను ఎలా సర్దుబాటు చేయాలి అనే విషయం పై అధ్యయనం చేయాలని అన్నారు.

కాని ఆదోని ప్రాంత ప్రజల సెంటిమెంటును గౌరవిస్తూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఆదోని జిల్లా ఏర్పాటు తప్పక పరిశీలిస్తామని అన్నారు.మీనాక్షి నాయుడు కి జిల్లాల పునర్ విభజన మంత్రి అనగాని సత్య ప్రసాద్ తో ఆదోని జిల్లా ఏర్పాటు పై హామి ఇప్పించేందుకు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జేఏసి నాయకులు రఘురామయ్య, అశోకానంద రెడ్డి, నూర్ అహ్మద్, కోదండ, కృష్ణమూర్తి గౌడ్, రామతీర్థం అంమ్రేష్, రామలింగ, గణేష్,శేఖర్, కుంకునూరు వీరేష్, దస్తగిరి నాయుడు, రాజు, సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

## సచివాలయాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

కందుకూరు, :కందుకూరు పట్టణం 3 వార్డు, నల్లమల్లివారితోటలో గల సచివాలయాన్ని శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం మధ్యాహ్నం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించారు. సిబ్బంది ఏ ఏ విధులకు వెళ్లారో అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుతున్న సేవలు, పథకాల అమలు గురించి ఆరా తీశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ కే.అనూషతో కలిసి బృందావనం ప్రాంతంలో వీధులు, డ్రైనేజీ కాలవలను పరిశీలించారు. వీధుల్లో చెత్తను ఏరోజుకారోజు తొలగించాలని అధికారులకు సూచించారు. ఖాళీ ప్లాట్లలో అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించారు. ప్లాట్ల యజమానులతో మాట్లాడి పిచ్చి మొక్కలు తొలగించాలని కమిషనర్ ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో పాటు పార్టీ నాయకులు చనమాల శ్రీధర్, శ్యామ్, యన్.లక్ష్మణరావు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు టివిసి చారిటర్బుల్ ట్రస్ట్ సాయం

.కడియం ప్రతినిధి,వై.నరేష్ ఆపదలో ఆదుకోవడాన్ని మించిన ఆత్మ సంతృప్తి మరొకటి లేదని టివిసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి అన్నారు. మండలంలోని దోసాలమ్మ కాలనీలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో యాల్లంశెట్టి సముద్రుడు , లక్ష్మి లకు చెందిన ఇల్లు పూర్తిగా కాలి, కట్టుబట్టలతో మిగిలారు. విషయం తెలుసుకున్న టీవీసి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తాడాల విష్ణు చక్రవర్తి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ధైర్యం చెప్పారు.10 వేలు రూపాయలు నగదు, 25 కేజీల బియ్యం, దుప్పట్లు, కొత్త బట్టలు సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో తాడాల కృష్ణ కుమార్, కొత్తపల్లి శివాజీ, సాపిరెడ్డి కామేష్, చిరుకూరి రామకృష్ణ, గణేశుల చక్రవర్తి, మార్గాని బలరాం, తూపాటి వరాలు తదితరులు పాల్గొన్నారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### -అధికారుల పనితీరుపై తీవ్ర ఆగ్రహం

కందుకూరు, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని సోమవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు.రిటైర్డ్ ఉద్యోగి ఒకరు, సీటులో కూర్చుని దర్జాగా విధులు నిర్వహిస్తుండడాన్ని ఎమ్మెల్యే నాగేశ్వరరావు గమనించారు. ప్రైవేటు వ్యక్తి ఇక్కడ ఎలా పనిచేస్తున్నారు ? ఎవరు పర్మిషన్ ఇచ్చారు ? ఇంత జరుగుతుంటే మీరేం చేస్తున్నారు ? ఏం తమాషా చేస్తున్నారా ?... అంటూ సబ్ రిజిస్ట్రార్ రామకోటయ్యపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ప్రైవేటు వ్యక్తులు లోపలికి వస్తే ఊరుకునేది లేదని ఘాటుగా హెచ్చరించారు. రిజిస్ట్రేషన్ ఫీజు కాకుండా, అదనంగా ఏమైనా డబ్బులు వసూలు చేస్తున్నారా అని... అక్కడున్న పలువురిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశ్నించారు. తమ దగ్గరనుంచి అదనంగా డబ్బులు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా పలువురు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం సబ్ రిజిస్ట్రార్, కార్యాలయ సిబ్బందితో ఎమ్మెల్యే ప్రత్యేకంగా మాట్లాడారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే వారి దగ్గర అదనంగా ఒక్క రూపాయి వసూలు చేసినా ఒప్పుకునేది లేదని హెచ్చరించారు. కార్యాలయ సిబ్బంది నిర్లక్ష్యం, అవినీతిపై ప్రజల నుంచి ఇటీవల ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నాయని అన్నారు. ఇకనుంచైనా సిబ్బంది బాధ్యతగా విధులు నిర్వహించాలని లేకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారిని హెచ్చరించారు.